విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 23 జనవరి 2025 8 పేజీలు

జగత్‌సింగ్ దలేవాల్‌కు మద్దతుగా... నిరసనలు

25న గుంటూరులో, 26న రాష్ట్ర వ్యాప్తంగా.. జయప్రదానికి కేవీవీ ప్రసాద్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ రైతు సంఘాల సమన్వయ సమితి(ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో డిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు జగత్ సింగ్ దలేవాల్‌కు మద్దతుగా, రైతు వ్యతి రేక నల్లచట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, భారత -మిగతా 2 లో ...

పేదల కోసం పోరాడిన ఆనందరావు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగించిన గొప్ప వ్యక్తి ఆనందరావు అని కొనియాడారు. గ్రామ సమస్య లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో సఫలీకృతుడయ్యాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో ఇటీవల మృతిచెందిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బొల్లెద్దు ఆనందరావు సంస్మరణ సభ బుధవారం జరిగింది. ఈ సభకు గ్రామ శాఖ కార్యదర్శి జవ్వాది సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఆనందరావు చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ఆనందరావు ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడంలో ముందుండే వాడని కొనియాడారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఇప్పటివరకు నిబద్ధతగల కమ్యూనిస్టు నాయకుడిగా పనిచేశారని తిరుపతయ్య అన్నారు. వారి ఆశయ సాధన కోసం సీపీఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తిరుపతయ్య పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు అన్నే చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఆనందరావు మాకు ఎంతో సన్నిహితుడని ఆయన లేని లోటు తీర్చలేనిదని సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు కుటుంబ సభ్యులకు 100వ వార్షికోత్సవం సందర్భంగా ఆయనకు సన్మానం చేసిన చిత్రపట జ్ఞాపికను సీపీఐ నాయకులు అందజేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య ఆనందరావు మీద పలు గేయాలను -మిగతా 2 లో ...

ఇసుక తవ్వకాల ప్రతిపాదనలు ఇవ్వాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో ఇసుక త్రవ్వకాల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను పదిహేను రోజుల్లోపు సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు పూర్తి చేసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ అమోదానికి ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సత్వరమే ఇసుకను అందించేందుకు నిబంధనల ప్రకారం ఇసుక త్రవ్వకాల అనుమతుల మంజూరుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 17 ఎకరాల పట్టభూముల్లో, 4.93 హెక్టార్ల ప్రభుత్వ భూముల్లో -మిగతా 2 లో ...

ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనుల్లో

తీవ్ర జాప్యం

- వేధిస్తున్న కిడ్నీ వ్యాధులు
- ఆందోళనలో ప్రజలు
- తక్షణమే చర్యలు చేపట్టాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ(రెడ్డిగూడెం) : జిల్లాలోని రెడ్డిగూడెం మండలం కొదప గ్రామంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ సంపు పంపు హౌస్ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం పంపు హౌస్ లను సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గ కోటేశ్వరరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘా నాయకులు ఎం నాగేశ్వరరావు, బి చంటి వీరాస్వామి, ఆర్డబ్ల్యూఎస్ సిపిడబ్ల్యూఎస్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి రాము, యూనియన్ నాయకులు శంకర్రావు బాబు తదితరులతో కలిసి సందర్శించారు. అనంతరం విలేకరులతో కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా తండాల గిరిజనులకు

కృష్ణ నీటిని త్రాగడానికి సరఫరా చేసే ప్రక్రియకు అటవీశాఖ ఎన్ఎస్పి. గేయిల్. హెచ్ పిసిఎల్. ఐఓసిఎల్ పర్మిషన్లు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం చేస్తున్నందువల్ల నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడుతున్న కారణంగా బాధ్యత ప్రజలకు మరింత ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని -మిగతా 2 లో ...

ప్రకృతి వ్యవసాయం దిశగా ...

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సాగులో పెట్టుబడి వ్యవసాయం తగ్గించి ఆదాయం పెంటే లక్ష్యంతో పొలం పిలుస్తోంది పేరుతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం దాములూరులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో బుధవారం కలెక్టర్ పాల్గొన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఎలా ఉంది? సాగుచేస్తున్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను -మిగతా 2 లో ...

ముగ్గురు పోలీసులపై వేటు

పోలీస్ సర్వీస్ నియామాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు : గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పోలీస్ సర్వీస్ నియమాలకు విరుద్ధంగా నగదు అప్పు తీసుకుని చెల్లించని ఘటనల్లో ముగ్గురు పోలీస్ సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఒక ఏఆర్ కానిస్టేబుల్, ఒక హోంగార్డు ఉన్నారు. వీరు ముగ్గురు ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సొసైటీస్(ప్రవర్తన) నియమాలు-1964 లోని మూడవ నిబంధన ఉల్లంఘించారని, అందువలన వీరి ముగ్గురిని -మిగతా 2 లో ...

ప్రజరక్షనలో రాజీలేకుండా పోలీసులు పని చేస్తారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో హాల్‌లో బుధవారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్ష కమిటీల ప్రారంభోత్సవం జరిగింది.

(మొదటి పేజీ తరువాయి)

పేదల కోసం పోరాడిన ఆనందరావు

ఆలపించారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సైకం శివయ్య, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, దారా గురునాథం, బండారు రాజారావు, బొల్లెద్దు లెనిన్, ఆవుల బసవపున్నయ్య, జవ్వాది వీరయ్య, జగ్గయ్య, ఎస్కే మదీనా, తాడిబోయిన నరేంద్ర, భాష తదితరులు ఉన్నారు.

జగత్ సింగ్ దలేవాల్‌కు మద్దతుగా... నిరసనలు

రాజ్యాంగాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న గుంటూరు నగరంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 26వ తేదిన నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గుంటూరు బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని, మద్దతు ధరల చట్టాన్ని చేయాలని డిమాండ్ చేస్తూ దలేవాల ఆమరణ దీక్ష చేపట్టి సుమారు 60 రోజులు కావస్తుందని, ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దులతో పాటు దేశవ్యాప్తంగా 13 మాసాల పాటు ఉద్యమం జరిగిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఎస్కేఎం ఆధ్వర్యంలో రెండవ దశ పోరాటం డిల్లీలో ప్రారంభించారని తెలిపారు. కర్షక, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ వారి హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున నిరసన తెలియజేయాలని, దానిలో భాగంగా 26న రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న నిరసన కార్యక్రమాలలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంజుల విఠల్ రెడ్డి, ఏరువాక రైతు సంఘం నాయకులు రవి, వ్యవసాయ కూలీ సంఘం నాయకులు ఈమని అప్పారావు, నాయకులు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాల ప్రతిపాదనలు ఇవ్వాలి : కలెక్టర్ నాగలక్ష్మి

ఇసుక త్రవ్వకాలకు చేసుకున్న దరఖాస్తులను కమిటీలో అమోదించారు. వీటికి సంబంధించి పర్యావరణ అనుమతులు వచ్చిన వెంటనే త్రవ్వకాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా 70 ఎకరాల్లో ఇసుక త్రవ్వకాల కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సకాలంలో పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి వెంకటసాయి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కె సీతారామి రెడ్డి, జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా పంచాయితీ అధికారి బీఎన్ఎన్ సాయికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమా బేగం తహశీల్దార్లు సిద్ధార్ధ, డి సీతారామయ్య, ఆర్ డబ్ల్యు ఎస్, రిజర్వ్ కన్జర్వేటీవ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం దిశగా ...

అడిగి తెలుసుకున్నారు. సాగునీటి సదుపాయం, మేలు రకపు విత్తనాలు ఇచ్చి ప్రోత్సహించాలని రైతులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాసం పెంపకం, గోకులం షెడ్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, పశువైద్య శిభిరాలపై డాక్టర్ శైలుమాధురి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదనరావు, మండల వ్యవసాయాధికారి శైలజ, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎన్కే నాయక్, రైతులు పాల్గొన్నారు.

ముగ్గురు పోలీసులపై వేటు

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్(క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) నియమాలు-1991లోని 8(1)వ నిబంధన ప్రకారం సస్పెండ్ చేయడం జరిగిందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ముగ్గురు పోలీస్ సిబ్బంది, తమ సహోద్యోగులు, స్నేహితులు, తెలిసిన వారు, చిట్‌ఫండ్ సంస్థలు, ప్రైవేటు ఆర్థిక లావాదేవీల సంస్థల వద్ద ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులను తనఖా పెట్టి ఋణాలు తీసుకున్నారని, వాటిని చెల్లించకుండా ఉండటం వలన వీరిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎవరైనా పోలీస్ సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ఏవైనా ఆర్థికపరమైన లావాదేవీల్లో పాల్గొన్న, మధ్యవర్తిత్వం వహించినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం

పరిస్థితులు మరింత విశ్రమించకుండా ప్రభుత్వ రంగాలకు చెందిన ఆయా శాఖలు సంస్థలు తక్షణమే పర్మిషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ మే తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో పశ్చిమ కృష్ణ ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం మినహా తిరువూరు మైలవరం, నందిగామ. జగ్గయ్యపేట నియోజకవర్గాలు ఫ్లోరైడ్ వాటర్ ప్రభావిత బాధ్యత ప్రాంతాలేనని మరి ముఖ్యంగా ఎక్కువ గిరిజన తండాలతో నిండి ఉన్న ఏ కొండూరు మండలం మరింత ప్రమాదకరమైన క్లోరైడ్ వాటర్ తో కిడ్నీ వ్యాధుల బారిన పడిన అత్యధిక శాతం లో మృత్యువాత పడుతున్నారు అని తెలియజేశారు. 2016 నుండి మైలవరం రెడ్డిగూడెం మండలాలకు నిరంధించాలని నిర్మాణ పనులను ప్రారంభించి కొంతమేరకు కృష్ణా నీటిని అందించారు ప్రజా రాజకీయ పార్టీలు ప్రజా ఆందోళనల ఫలితంగా 2022లో జలజీవన్ పథకం కింద 49.49 కోట్ల ఎస్టిమేషన్తో 120,000 లీటర్ల సామర్థ్యంతో కుదపలో ఓవర్ హెడ్ ట్యాంక్ సంపు పంపు హౌస్ను ఏర్పాటు చేసి అక్కడనుండి ఏ కొండూరు మండలం లో 22 గ్రామపంచాయతీలకు సంబంధించి 38 శివార్లు 20 గిరిజన తండాలకు కృష్ణ వాటర్ ను జలజీవన్ పథకం పేరుతో అందించడానికి ప్రభుత్వం ఆనాడు పూనుకుంది సంవత్సరం నుండి ఈ నిర్మాణ పనులు చేస్తూనే ఆయా తండాలలో తాత్కాలికంగా ట్యాంకులు కట్టించి ట్రాక్టర్లతో కుదపసంపు నుండి నీళ్లు తెప్పించి ఆ చిన్న చిన్న ట్యాంకుల నింపి ఆ నీళ్ల త్రాగే అవసరాలను తీర్చడం జరుగుతుందని అది సంపూర్తిగా జరగడంలేదని కోటేశ్వరరావు విమర్శించారు ఏ కొండూరులో డయాలసిస్ సెంటర్ ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో ఏర్పాటు చేయాలని కోరుతూ గత రెండు మూడు దశాబ్దాలుగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ ప్రాంత ప్రజలు వివిధ రూపాలలో ఆందోళనలు అధికారులకు విన్నవించు వడం అనేకసార్లు జరిగిందని అన్ని రాజకీయ పార్టీలకు కూడా పలు విధాలుగా ఆందోళనలు చేయడం జరిగిందని కోటేశ్వరరావు తెలిపారు

వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టండి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర నడిఒడ్డున ఉన్న వెల్ఫేర్ సెంటర్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల అభివృద్ధి కమిటీ చొరవతో నిధులు సేకరణ చక్కగా జరుగుతుందని, దీంతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నాయని, దీని పట్ల సీపీఐ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు వెల్ఫేర్ సెంటర్‌లో కేటాయించిన ఆరు ఎకరాల స్థలంలో హాస్పిటల్ నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. కానీ ఆసుపత్రి నిర్మాణం కాకుండా రూ.96 లక్షలతో ఈ ఆరు ఎకరాల స్థలం చుట్టు గోడ నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని, కేవలం గోడ నిర్మిస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. గోడ నిర్మించి వదిలేయడం వలన గతంలో వెల్ఫేర్ సెంటర్‌లో చోటుచేసుకున్న అసాంఘిక శక్తుల ఆగడాలు మళ్లీ ప్రారంభం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ హత్యాయత్నాలు చోటుచేసుకోగా వారిలో ఒకరు మృతి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కేవలం గోడ కాకుండా ఆసుపత్రి నిర్మాణాన్నే చేపట్టాలని కోరారు. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణం చేపడతామని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తక్షణమే ఆసుపత్రి నిర్మాణం చేపట్టడంతో పాటు చుట్టూ వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని మాల్యాద్రి విజ్ఞప్తి చేశారు.

సీపీఐ నాయకులు సైదయ్య కన్నుమూత

విశాలాంధ్ర-తాడేపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ నులకపేట శాఖ సీనియర్ నాయకులు షేక్ సైదయ్య (61) బుధవారం ఉదయం కన్నుమూశారు. వారి భౌతిక కాయాన్ని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, జి.శివ,షేక్ బాషా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

పదో తరగతి విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని ఒక ప్రైవేటు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థికి ఓ ఉపాధ్యాయుడు తీవ్రంగా కొట్టడంతో అతని రెండు కాళ్ళకు గాయాలయ్యాయి. కర్రతో దాదాపు 20 దెబ్బలు బలంగా కొట్టడంతో రెండు కాళ్ళు, తొడలు నల్లగా కమిలిపోయాయి. చర్మం లేచి పోయి ఎరుపెక్కి గాయాలయ్యాయి. చదువు సంగతి దేవుడెరుగు ఈ విధంగా అన్ని దెబ్బలు కొట్టడమేంటని తోటి విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయుడు కొట్టిన తీరు పట్ల కూడా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఇంకో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో కూడా ఇటీవల ఇటువంటి సంఘటనే చోటు చేసుకుంది. అక్కడ చదువుతున్న విద్యార్థిని ఓ అధ్యాపకుడు ఈ దెబ్బలకు మించి కొట్టాడంటే అతిశయోక్తి కాదేమో. ఈ విధంగా కొడితే ఎలాగని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

గ్రామ చెరువు డి.నెం.203, చమళ్ళమూడి గ్రామము, పట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా.

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, పట్టిచెరుకూరు(మం), చమళ్ళమూడి గ్రామములో ఉన్న గ్రామ చెరువు డి.నెం. 203నకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన పనులకు రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికి టెండర్ షెడ్యూళ్ళను ది.23-01-2025 నుండి ది.05-02-2025 సాయంత్రం 4 గంటలకు వరకు కార్యాలయ పని వేళలలో సదరు సంస్థ కార్యానిర్వహణాధికారి వద్ద పొందవచ్చును. టెండరు దరఖాస్తుతోపాటు టెండరు ధరావత్తు పైకము డి.డి. ద్వారా గాని నగదు రూపంలో గాని చెల్లించి రశీదు పొంది ఇందుతో జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది.06-02-2025 మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించి అదేరోజు సాయంత్రం 4గంటలకు హాజరైన కాంట్రాక్టర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు గ్రామ చెరువు కార్యాలయం, చమళ్ళమూడి గ్రామము నందు ఆఫీసు పని దినములలో సంప్రదించగలరు.

వ.నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూల రసీదు	పని పూర్తిచేయు కాలము
1)	చెరువు కట్టలు పటిష్టపరచుట	రూ.5,00,000/-	రూ.5000/-	రూ.500/-	2 నెలలు
2)	పీకిన ముళ్ళకంప తొలగించుట	రూ.5,00,000/-	రూ.5000/-	రూ.500/-	2 నెలలు

ప్రదేశము: చమళ్ళమూడి
తేది: 22.01.2025

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి, డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004.
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి : sbi.05256@sbi.co.in

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ టు, రూల్స్ 2002 లోని రూల్ 9(1) R/W 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి మన్నెన సూర్యకళ, భర్త: మన్నెన కోటేశ్వరరావు, ఫ్లాట్ నెం.104, మైత్రి హోమ్స్,St.Ann's ఉమెన్స్ డిగ్రీ కాలేజి ఎదురు రోడ్డు ఎదురు, హోసన్నా మందిర్ దగ్గర, గోరంట్ల, గుంటూరు-522034, **మరొక చిరునామా:** డోర్ నెం.9-39/8ఎ, శివాలయం వీధి, రైస్‌మిల్ దగ్గర, యర్రబాలెం, గుంటూరు జిల్లా-522503, **2) శ్రీ మన్నెన కోటేశ్వరరావు, తండ్రి: సూర్యనారాయణ,** ఫ్లాట్ నెం.104, మైత్రి హోమ్స్, **St.Ann's** ఉమెన్స్ డిగ్రీ కాలేజి ఎదురు రోడ్డు ఎదురు, హోసన్నా మందిర్ దగ్గర, గోరంట్ల, గుంటూరు-522034, **మరొక చిరునామా:** డోర్ నెం.9-39/8ఎ, శివాలయం వీధి, రైస్‌మిల్ దగ్గర, యర్రబాలెం, గుంటూరు జిల్లా-522503.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎసిపిసి, గుంటూరు** యొక్క అధీకృత అధికారి **తేది.08-04-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.08-04-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.35,27,081/- (అక్షరాల ముప్పైఐదు లక్షల ఇరవైఏడు వేల ఎనభైఒక్క రూపాయలు మాత్రము)** ప్లస్ కాంట్రాక్ట్యుపల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥నవి వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు ఋణగ్రహీతలు/తనఖాదారులు/ హామీదారులు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది. సదరు డిమాండ్ నోటీసును **తేది.24-04-2024 న ఆంధ్రప్రభ (తెలుగు దినపత్రిక) గుంటూరు జిల్లా ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక) విజయవాడ ఎడిషన్** లలో రూలు 13(2) ప్రకారం ప్రచురించడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **25-06-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును**తేది.30-06-2024** న **ఈనాడు (తెలుగు దినపత్రిక) గుంటూరు జిల్లా ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక) విజయవాడ ఎడిషన్**లలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.08-04-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి **15** రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులను **"ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా"** ప్రాతిపదికన ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు

శ్రీమతి మన్నెన సూర్యకళ, భర్త: మన్నెన కోటేశ్వరరావుకు చెందిన తనఖావుంచబడిన ఆస్తులు.
షెడ్యూలు ఎ : గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని, గోరంట్ల డి.నెం.465/1 నందు ఎ.10.32 సెంట్లలోని ఎ.1.05 సెంట్లు, అందులోని 723 చ॥గ॥ల (మొత్తం 754 చ॥గ॥లలో రోడ్డు విస్తరణకు పోగా మిగిలినది) విస్తీర్ణముగల ప్లాట్ నెం.1 మరియు అందులో **"మైత్రి హోమ్స్"** పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** మునిసిపల్ రోడ్డు-113' 2", **దక్షిణం :** ఇతరులకు చెందిన ఆస్థి-57' 6", **పడమర :** మురుకుపూడి వెంకటాచార్యులుకు చెందిన భూమి కొంతమేర మరియు 33 అ॥ల వెడల్పు గల రోడ్డు కొంతమేర-113' 2", **ఉత్తరం :** మద్దిరాల శివనాగ రాజేంద్రప్రసాద్ వగైరాలకు చెందిన ప్లాట్ నెం.2-57' 6". ఈ హద్దుల మధ్యగల 723 చ॥గ॥లు లేదా 604.50 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము దీనిలో
షెడ్యూల్-బి: (ది.05.09.2019 నాటి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3859/2019 ప్రకారం) పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్థి నందు అవిభాజిత, అనిర్దేశిత వాటా 39.58 చ॥గ॥ల లేదా 33.09 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు **"మైత్రి హోమ్స్"** అపార్ట్‌మెంట్ లోని గ్రౌండ్ ఫ్లోర్ నందు 1024 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలిపి), స్టిల్ట్ ఫ్లోర్ సందు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో పాటు ఉమ్మడి పార్కింగ్, అన్ని కామన్ మరియు ఉమ్మడి హక్కులు, సౌకర్యములు, అన్ని అనుభుక్తపు హక్కులతో పాటుగల ఫ్లాట్ నెం.104కు సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం.103.

ప్రదేశం : గుంటూరు, తేది : 22-01-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎసిపిసి, గుంటూరు.

ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మహంకాళి సుబ్బారావు, షేక్ సుభాని

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక శివయ్య స్తూపం సెంటర్‌లో పల్నాడు జిల్లా అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రథమ మహాసభలు జరిగాయి. స్థానిక సీపీఐ కార్యాలయంలో ప్రతినిధుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మహంకాళి సుబ్బారావు, కార్యదర్శిగా షేక్ సుభాని, 9 మంది సభ్యులతో జిల్లా కమిటీని, జిల్లా కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా నర్రా రంగస్వామి ప్రత్తిపాటి నాగరాజు, యం.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా కే మల్లికార్జున్, మర్రి వేముల మరియదాసు, కోశాధికారిగా రోడ్డ అంజిరెడ్డిలను ఎన్నుకున్నారు.

ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలిక

విశాలాంధ్ర-దాచేపల్లి: దాచేపల్లికి చెందిన ఒక బాలిక (17) నాలుగు రోజుల కితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ నెల 19న పోయిన ఆ బాలిక తిరిగి ఈ రోజు వరకు ఇంటికి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ చెప్పారు.

ఇద్దరు యువకుల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర-మంగళగిరి : ఇద్దరు యువకుల మధ్య ఘర్షణ నేపథ్యంలో కేసు నమోదు చేసి మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ వారిని హెచ్చరించారు. మంగళగిరి మండలం నవులూరులో వివాహిత పట్ల దురుసుగా ప్రవర్తించడంతో ఆమె భర్త యువకుడి మధ్య గొడవ జరిగి దాడి చేసి కొనగా ఇద్దరికీ గాయాలైనందువలన కేసు నమోదు చేసి మండల తహశీల్దార్ వద్ద వారి సత్ప్రవర్తన నిమిత్తం రూ.5 లక్షల బైండోవర్ చేయడం జరిగిందని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ తెలిపారు. మండల పరిధిలోని గ్రామ ప్రజలు గొడవలకు దౌర్జన్యాలకు పాల్పడకుండా ఉండాలని ముఖ్యంగా యువకులు ఘర్షణలకు గొడవలకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకోవద్దని రూరల్ ఎస్సై తనదైన శైలిలో హెచ్చరించారు.

చిట్టిబాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రజక కులాన్ని చాకలోడ అని అవమానకరంగా దూషిస్తూ టీవీ డిబేట్‌లో హీనంగా మాట్లాడిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సినీ దర్శకులు, నటులు త్రిపురనేని చిట్టి బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రజక వృత్తి ధోబీ ఘాట్ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు చెన్నూరి చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు కి వినతిపత్రం అందజేశారు. రజక కులాన్ని సభ్యసమాజంలో తక్కువ చేసి మాట్లాడి అగౌరవపరిచిన త్రిపురనేని చిట్టి బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.

పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు సృజనాత్మక అవార్డు

విశాలాంధ్ర-మంగళగిరి : ఉన్నత ప్రమాణాలతో కూడిన పాఠ్య ప్రణాళికను రూపొందించడంతో పాటు సృజనాత్మక బోధనా పద్ధతులను పాటిస్తోన్న పారి స్కూల్‌ను 2024 సంవత్సరానికి గాను ఉత్తమ బిజినెస్ స్కూల్‌గా ఎంపిక చేసినట్లు అకడమిక్స్ ఇన్ సైట్స్ మేగజైన్ పేర్కొంది. ఈ నెల 18న బెంగళూరులో జరిగిన మేగజైన్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా, పారి స్కూల్ డైరెక్టర్ ధర్మతేజలు నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో మూడేళ్ల కిందట ప్రారంభమైన పారి బిజినెస్ స్కూల్ ఎంబీఏ, బీబీఏ కోర్సుల నిర్వహణలో నూతన ఒరవడిని అవలంభిస్తోంది. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, విశేష అనుభవం ఉన్న అధ్యాపకుల ద్వారా బోధనను కొనసాగిస్తోంది దీన్ని గుర్తించిన అవుట్లుక్ మ్యాగజైన్ గతంలో దక్షిణ భారతదేశంలోనే ఎమర్జింగ్ బిజినెస్ స్కూల్ గానూ, బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ గానూ గుర్తించింది. కేరీర్ 360 వెబ్‌సైట్ ఇండియాస్ బెస్ట్ బిజినెస్ స్కూల్ గానూ గుర్తించింది. ప్రపంచ స్థాయి విద్యాబోధనతో పాటు ఉత్తమ ప్రమాణాలను కైవసం చేసుకోవడంలో పారి బిజినెస్ స్కూల్ ప్రతిభను కనబర్చింది. దీన్ని గుర్తించిన అకడమిక్ ఇన్సైట్స్ మేగజైన్ 2024 ఏడాదికి గానూ బెస్ట్ బిజినెస్ స్కూల్‌గా ఎంపిక చేసి అవార్డును ప్రకటించింది. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ మనోజ్‌కుమార్ అరోరాలు పారి స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్‌ను అభినందించారు.

రూ.10 కోట్లకు బంగారు నగల వ్యాపారి టోకరా..!!

విశాలాంధ్ర-దాచేపల్లి: కొట్ల బజారులో బంగారు నగల వ్యాపారి ఒకరు దాదాపు రూ.10 కోట్లకు టోకరా పెట్టినట్లు తెలిసింది. బుధవారం ఉదయం నుంచి ఆయన దుకాణంలో గానీ, ఇంట్లో గానీ కనిపించకపోవడంతో కొట్ల బజారులో అందరికీ అనుమానం వచ్చింది. ఆయన కుటుంబీకులు ఎవరూ కనిపించకపోవడంతో అప్పులు ఇచ్చిన వారంతా ఆందోళనకు లోనయ్యారు. ఇంటికి, దుకాణానికి తాళాలు వేసి ఉన్నాయి. అయితే రూపాయికి 22 పైసల చొప్పున ఇచ్చాడు. ఈ ఐపీ బాటలోనే కొట్ల బజారుకు చెందిన మరి కొంతమంది వ్యాపారులు ఉన్నట్లు సమాచారం.

లింగంగుంట్ల భూముల సమస్య పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్యను రానున్న ఉగాది పండుగ నాటికి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. లింగంగుంట అగ్రహారం పుష్పగిరి పీఠాధిపతి తరపున పి చంద్రశేఖర్ శర్మ, అగ్రహారం రైతులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు బుధవారం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ను కలిశారు. పుష్పగిరి పీఠానికి చెందిన లింగంగుంట్ల అగ్రహారం పరిధిలో సుమారు 1950 ఎకరాల భూములను 1500 మంది రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారు. ఈ భూములపై తమకు హక్కులు కల్పించాలని 2007 సంవత్సరం నుండి రైతులు పీఠాధిపతులను కోరుతున్నారు. రైతులకు అగ్రహారం భూములపై హక్కు కల్పించేందుకు పీఠాధిపతి కొన్ని షరతులు విధించడంతో రైతులకు, పీఠాధిపతి కి మధ్య దశాబ్దాలుగా సమస్య నలుగుతూ ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు చొరవతో పీఠాధిపతి తరపున జిపిఏ గా ఉన్న చంద్రశేఖర్ శర్మ రైతులతో చర్చల్లో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సమక్షంలో రైతులు, పీఠాధిపతి తరపున వచ్చిన ప్రతినిధి తమ ఒప్పందాలను వివరించారు. అగ్రహారం కుటుంబ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు అన్నారు.

డ్రైవర్ల అప్రమత్తతో సుఖ ప్రయాణం

గుంటూరు జిల్లా ఉపరవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందని గుంటూరు జిల్లా ఉపరవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపరవాణా కమిషనర్ మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలలో పనిచేసే డ్రైవర్లు మరింత అప్రమత్తతో పాటు పరిమితికి మించి విద్యార్థులను బస్సు లోపలికి అనుమతించరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ గానీ, అధిక వేగంతో బస్సులను నడుపరాదని డ్రైవర్లను హెచ్చరించారు. ఉత్తమంగా డ్రైవింగ్ చేస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ డ్రైవర్లను సన్మానించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, తెనాలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు టి.రాఘవరావ్, మధుసూదన్‌రావ్, చేబ్రోలు మండలం ఎస్ఐ డీవీ క్రిష్ణ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ (డిఎంహెచ్ఓ)అధికారి కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి కొర్ర అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ లెవెల్ మాతృ మరణాలపై సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తుళ్లూరు పరిధిలోని పెదపరిమిలో డిసెంబర్ నెలలో జరిగిన, ఒక మాతృ మరణానికి గల కారణాలను కమిటీ సమీక్షించింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్. ఎం.మజిదాబి, డీసీహెచ్ఎస్ డాక్టర్ అరుణ, డాక్టర్. బుచ్చిబాబు, డాక్టర్ సుధీర్ బాబు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు గ్రామానికి చెందిన దర్శి సురేష్ (35) కౌలు పొలాలు చేస్తూ పత్తి, మిర్చి వేయడంతో తెగుళ్లతో పంట నష్టం రావడంతో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని పెదకూరపాడు ఎస్ఐ గిరిబాబు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసు నమోదు చేసి సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమరావతి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.

మధుమేహంతో నరాల సమస్య

-ఆరోగ్య సభలో ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వెంకట సందీప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం సమస్యను పెద్ద మహమ్మారిగా భావించాలని, దీని వల్ల ముఖ్యంగా రక్త సరఫరా చేసే నరాలు దెబ్బతినటంతో పాటు శరీరంలోని అన్ని అవయవాలకు ప్రమాదం పొంచి ఉంటుందని యేలూరు హాస్పిటల్ కన్సల్టెంట్, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ నందిపాటి వెంకట సందీప్ హెచ్చరించారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'మధుమేహం, దాని వలన వచ్చే ఇతర అనారోగ్య సమస్యలు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట సందీప్ మాట్లాడుతూ దాహం ఎక్కువగా అవ్వడం..మూత్ర విసర్జనకు ఎక్కువసార్లు వెళ్లడం..నీరసం అనిపించడం..ఆకలి ఎక్కువగా ఉండటం..బరువు తగ్గడం లాంటి లక్షణాలు మధుమేహం వచ్చిన వారిలో కనిపిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒకసారైనా షుగర్ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. మధుమేహంలో చాలా రకాలు ఉన్నప్పటికీ ముఖ్యంగా మనం రెండు రకాల గురించి చెప్పుకోవాలని, అవి ఒకటి టైప్-1, టైప్-2లు అని, టైప్-1 డయాబెటీస్ అంటే అసలు ఇన్సులిన్ ఉత్పత్తి జరగకపోవడం అని, సాధారణంగా ఈ రకం డయాబెటీస్ పెద్దలలో ఎక్కువగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, సీహెచ్.సుబ్బారెడ్డి, పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-మాచర్ల: మండలంలోని కొత్తపల్లి అమ్మని జమ్మలమడక గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి కట్టా లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి కోర్టు
(జూనియర్ డివిజన్) పిడుగురాళ్ళ
OS No.139/2023

బిట్వీన్

పఠాన్ బాజీ ... వాది

మరియు

కొండిపర్తి సురేష్ ... ప్రతివాది

టు

కొండిపర్తి సురేష్, తండ్రి పురుషోత్తం,వయస్సు 32 సం।।లు, వ్యాపారం, అడ్రస్ డి.నెం. 15-2-24 ఇజ్రాయిల్‌పేట, 1వ లైను, గుంటూరు పట్టణం & జిల్లా.

పై నెంబరు దావాను వాది మీపై బాకీ వసూలు నిమిత్తం దావా వేసి ఉన్నాడు. సదరు దావాలో కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనక కాలయపన చేయుచున్నారు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలను కోర్టు వారు డి. 31-01-2025న వాయిదా వేసి ఉన్నారు. వాయిదా రోజు ఉదయం గం।। 10-30 ని।। మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలపగలరు. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానం చేయబడును.

(ఈ నోటీసు కోర్టు వారి ఆదేశాల మేరకు జారీ చేయబడినది)
వాయిదా డి. 31-01-2025

బి. అప్పారావు
వాది తరపు న్యాయవాది
పిడుగురాళ్ళ టౌన్, పల్నాడు జిల్లా
సెల్ నెం. 9515453042

CHANGE OF NAME

I, **BODDU TEJASWINI** (Old Name), W/o. **Deva Vara Ravi Karun Prakash P**, Resident of Door No.133-2-106, Power Pet 2nd Lane, Behind KFC, Amaravathi Road, Guntur, Guntur District - 522034, Andhra Pradesh. I have changed my name as **RINA KARUNA THEJASWI P** (New Name) W/o. **Deva Vara Ravi Karun Prakash P**. Hereafter my name is known as **RINA KARUNA THEJASWI P** (New Name) W/o. **Deva Vara Ravi Karun Prakash P.**

CHANGE OF NAME

I, **PARAKATI RAVEENDRA ISAIAH KUMAR** (Old Name), S/o. **Parakati Prakasham Bhagavathar**, Resident of Door No.133-2-106, Power Pet 2nd Lane, Behind KFC, Amaravathi Road, Guntur, Guntur District - 522034, Andhra Pradesh. I have changed my name as **RAVI KUMAR P** (New Name) S/o. **Parakati Prakasham Bhagavathar**. Hereafter my name is known as **RAVI KUMAR P** (New Name) S/o. **Parakati Prakasham Bhagavathar.**

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, రాజేంద్రనగర్, కాకతీయ వీధి, 3వ లైను కాపురస్తులు **వాసిరెడ్డి వీరయ్య గారి కుమార్తె వాసిరెడ్డి భ్రమరాంబ (సెల్: 9399990404, 9849913944)** అను నేను తెలియజేయునది- నా పేరిట గుంటూరు సిటీ, జెకెసి కాలేజీ రోడ్డు బాపతు కొరిటెపాడు డి.నెం.240 సందలి చ.గ.812ల అస్తికి సంబంధించి **డి.14-06-2005న** శ్రీ గుంటూరు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.12370/2006రు ఒరిజినల్‌ను డి.09-01-2025న** గుంటూరు ఆర్‌టిఓ ఆఫీసు వద్ద జిరాక్సు తీయించుకుని వస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, నల్లచెరువు 12/2వ లైను, డోరు నెం.81-13-1166రు కాపురస్తులు **తాత పుల్లారావు గారి భార్య తాత ధనలక్ష్మి (సెల్: 9491897137)** అను నేను తెలియజేయునది- గుంటూరు సిటి, పాత గుంటూరు, బాలాజీనగర్ డి.నెం.684/బి, రాజీవ్ గృహకల్ప, బ్లాకు నెం.1రు, ఫ్లాట్ నెం.జి-7 ఆస్తికి సంబంధించి **డి.08-08-2013న** విక్రయ **దస్తావేజు నెం.8598/2013రుగా** గుంటూరు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజును **డి.19-12-2024న** బాలాజీనగర్‌లోని ఆస్తి వద్దకు వెళ్లి తిరుగు ప్రయాణములో బస్టాండ్ వద్ద గల కొల్లి **శారద** కూరగాయల మార్కెట్ వద్ద పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి, మంగళగిరి పట్టణ సీపీఐ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళగిరి ఎయిమ్స్ ఆటో డ్రైవర్స్ యూనియన్(ఏఐటీయూసీ) సాధారణ సమావేశం మంగళగిరి ఏఐటీయూసీ కార్యాలయంలో చిన్ని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రభుత్వం నుంచి కార్మికులకు రావలసిన సంక్షేమం గురించి చర్చించారు. ఈ నెల 24వ తేదీన జరిగే గుంటూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని చిన్ని సత్యనారాయణ, అన్నవరపు ప్రభాకర్‌లు కోరారు. కార్మిక నాయకులు రాచకొండ శివ, గండికోట దుర్గారావులు మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ జరుగు ఆటో కార్మిక సంఘ జిల్లా మహాసభలకు మంగళగిరి నుంచి ఆటో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-వినుకొండ : శర్మ స్కూలు ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ ఎం వి రెడ్డి కంటి వైద్యశాల వారి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని వెల్లటూరు రోడ్ లో గల శర్మ స్కూల్ నందు 21 మరియు 22, తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని శర్మ స్కూల్ కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ అయిన వి.వి శర్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్నవారికి విజన్ ఐడెంటిఫికేషన్ కార్డు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరములో శర్మ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ పిల్లలందరినీ మరియు స్టాఫ్ ను సుమారుగా 535 మందిని పరీక్షించడం జరిగింది. వీళ్లలో సుమారుగా 84 మంది కంటి చూపు ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. వీరికి రాయితీపై డాక్టర్ ఎం వి రెడ్డి ఐ హాస్పిటల్ నందు కళ్లజోళ్ళు, చుక్కల మందులు, కంటి పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని దుర్గి పశువైద్యాధికారి డా.డి.దిలీప్ అన్నారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా బుధవారం అడిగొప్పుల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డా.దిలీప్ 73 దూడలు, 68 గేదెలు, ఎద్దులకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. 53 పశువులకు చూడి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాగంటి నరేంద్ర, వడ్లపల్లి శ్రీను, వీఎల్ఓ శ్రీనివాసరావు పశుసంవర్ధక సహాయకులు, గోపాలమిత్ర, 35 మంది రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్, పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక అంకిరెడ్డిపాలెం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు యూనిఫామ్, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజిని మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలోనే చక్కటి విద్య సాధ్యమౌతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ ధరించి పరిశుభ్రంగా పాఠశాలకు రావాలని అన్నారు. పాఠశాల అసెంబ్లీ హాల్‌లో యూనిఫామ్, పరిశుభ్రతపై ఉపాధ్యాయిని ఆర్.విజయకుమారి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన తరుణంలో ఉన్నామని, ఈ క్రమంలో ఎవరు కలసి వచ్చినా కలుపుకుని ముందుకు వెళ్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గంజాయి, గుట్కా, గుండాయిజం, రౌడీయిజం లేని అభివృద్ధి మార్గంలో రాష్ట్రాన్ని నడిపించడమే కూటమి ప్రభుత్వ, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అన్నారు. వినుకొండ పురపాలక సంఘంలో బుధవారం వైకాపాకు గట్టి షాక్ తగిలింది. వైకాపాకు చెందిన ఐదుగురు కౌన్సిలర్లు జీవీ ఆంజనేయులు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జీవీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినుకొండ పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్తాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికా ర్జున రావు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్‌ఖాన్, పి.వి.సురేష్ బాబు, షమీం ఖాన్, పత్తి పూర్ణ, పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్లు, గోడలపై పోస్టర్లు నిషేధం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలో ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ రోజువారీ పర్యటనల్లో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్లు మరియు గోడలపై సినిమా పోస్టర్లు, మతపరమైన పోస్టర్లు మరియు వ్యాపార ప్రకటనల పోస్టర్లను అతికించకుండా పౌరులకు , వ్యాపార యజమానులకు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ విజ్ఞప్తి చేశారు.

ఎడ్ల బండలాగు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 71వ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఒంగోలు జాతి బలప్రదర్శన పోటీలను ఏర్పాటు చేశారు. వినుకొండ రోడ్డులో బుధవారం ఏర్పాటు చేసిన ఆరు పళ్ళ విభాగం లోని ఎడ్ల బండలాగు పోటీలను మాచర్లకు చెందిన రవితేజ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, దాత గోనుగుంట్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈపోటీలకు 7 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఎడ్ల యజమానులు, దాతలను నిర్వహణ కమిటీ శాలువాలతో సన్మానించారు. గూడా శ్రీను,బండ్ల ప్రసాద్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.నిర్వహణ కమిటీ సభ్యులు గండె గోపాల్, కటకం రాంమోహనరావు పర్యవేక్షణలో పోటీలు జరుగుతున్నాయి. పరిసర గ్రామాల ప్రజలు, రైతులు పోటీలను తిలకించారు.

రావిపాటి టీడీపీ శాశ్వత సభ్యత్వం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ తెలుగు జాతి ఉన్నన్నాళ్లు తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ల చేతుల మీదగా రావిపాటి సాయి కృష్ణ లక్షరూపాయలు కట్టి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం అందుకున్నారు. సాయి కృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల్లా చూసే ఏకైక పార్టీ తెలుగుదేశమే అని తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యువనేత ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 26 న 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో కోటి సభ్యత్వాలు దాటిందంటే ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల నమ్మకం ఏస్థాయిలో ఉందో అర్థం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ తెలుగుయువత జిల్లా అధ్యక్షులు కొమ్మినేని సాంబశివరావు, అర్బన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్, జాగర్లమూడి శ్రీనివాస్, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు శంకుస్థాపన

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో పట్టణంలోని 32వ వార్డులో సిసిరోడ్లు, డ్రైనుల పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న కాలనీ వాసులతో మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఆక్రమణలను మీరే తొలగించి అభివృద్ధిలో భాగంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం 11వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. త్రాగు నీటి సమస్యలను ప్రజలు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికకు తెలుపగా ఆమె వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

బేటి బచావో భేటి పడావో కార్యక్రమం

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి మండల గ్రామం సంగం జాగర్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగంలోని రైల్వే చైల్డ్ హెల్ప్‌లైన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బేటి బచావో భేటి పడావో కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శివరామ కృష్ణ అధ్యక్షత వహించారు. రైల్వే చైల్డ్ హెల్ప్‌లైన్, గుంటూరు టీమ్ మెంబర్ వాకా లక్ష్మణ్‌నందన్ మాట్లాడుతూ భారతదేశంలో లింగ వివక్షతను నిర్మూలించడానికి, ఆడపిల్లల రక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ బేటి బచావో భేటి పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి నేటికి 10సంవత్సరాలైందన్నారు. ఈ సందర్భంగా బాలికల రక్షణ కొరకు చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 1098 24×7 అందరికి అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో మహేష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్స్ సౌజన్యంతో మల్టీస్పెషాలిటీ మెడికల్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. నమ్రత పుట్టినరోజు సందర్భంగా ఈ మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆంధ్ర హాస్పిటల్స్ డైరెక్టర్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.వి.రామారావు మాట్లాడుతూ సూపర్ స్టార్ మహేష్ బాబు దత్తత గ్రామం బుర్రిపాలెంలో మహేష్‌బాబు ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ క్యాంపులో మెడిసిన్, సర్జరీ, పిల్లల వైద్యులు, ఇ.ఎన్.టి., గుండె జబ్బులు, ఎముకల వైద్య నిపుణులు పాల్గొని 162 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామన్నారు. ఈ వైద్య శిబిరంలో డా.పవన్, డా.సయ్యద్ ముదసిర్, డి.కిషోర్, డా.అమర్, డా.రమేష్, నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-దుగ్గిరాల : దుగ్గిరాల పాతల లాకుల వద్ద బుధవారం దుగ్గిరాల ఎస్ఐ వెంకట రవి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో అవగాహన కల్పించి, కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడి ప్రమాదాలు నివారించాలని తెలిపారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలోని వీరవట్నం, వడ్లమూడి వారిపాలెం గ్రామాలలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి పర్యటించారు. ఆయా గ్రామాలలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మందిరాల పనితీరును పరిశీలించారు. వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించి తగు సూచనలు ఇచ్చారు. అదే విధంగా ఎన్ సిసిడి, క్యాన్సర్ స్క్రీనింగ్ లకు సంబంధించిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింహారెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు : పోలూరి

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు జరిపితే చర్యలు కఠినంగా ఉంటాయని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరు నరసింహారావు, కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్లాస్టిక్ వాడకంపై కలిగే అనర్థాలపై వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఛైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ 120 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో పట్టణంలో మూగజీవులు ప్రాణం విడుస్తున్నాయని, కవర్లను డ్రైనేజీలలో పడవేయడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుందన్నారు. దీంతో పట్టణంలో దోమల ఉధృతి పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు లేకపోలేదన్నారు. ఇక పట్టణ ప్రజలు వ్యాపారస్తులు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

సత్యనారాయణపురం రైల్వే రిజర్వేషన్ కౌంటర్ మార్పు

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : ఇప్పటి వరకు సత్యనారాయణపురంలో ఉన్న (ఫుడ్ జంక్షన్ వద్ద) రైల్వే రిజర్వేషన్ కౌంటర్ (పీఆర్ఎస్ కౌంటర్)ను శుక్రవారం నుండి మధురానగర్ స్టేషన్‌లోకి మార్పు చేస్తూ రైల్వే అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రయాణీకుల సౌకర్యానికి అనుగుణంగా మెరుగైన సేవలను అందించే ప్రయత్నంలో భాగం గా ప్రస్తుతం సత్యనారాయణపురంలో ఉన్న ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పిఆర్ఎస్) కౌంటర్ ఈనెల 24 నుండి మధురానగర్ రైల్వే స్టేషన్‌కు మార్చారు. ఇకనుండి మధురానగర్ స్టేషన్‌లో పిఆర్ఎస్ కౌంటర్ టికెట్ రిజర్వే షన్లు, రిజర్వ్ చేసిన టిక్కెట్ల రద్దు,అన్‌రిజర్వ్ టికెటింగ్ సిస్టమ్ (యుటిఎస్) టిక్కెట్ల జారీతో సహ అనేక రకాల సేవలను అందిస్తుంది.

మధురా నగర్ రైల్వే స్టేషన్‌లో పని చేయు వేళలు....

సోమవారం నుండి శనివారం వరకు...ఉదయం: 8:00 నుండి మధ్యాహ్నం 2:00వరకు, సాయంత్రం: 2:15 నుండి రాత్రి 8:00 వరకు పని చేస్తుంది. అలాగే ఆదివారం ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు మాత్రమే పని చేస్తుంది.ప్రయాణికులు ఈ మార్పును గమనించి అందుకు అనుగుణంగా రిజర్వేషన్‌లు నిర్వహించుకోవాలని సూచించారు.

నేటి నుండి సిస్టమ్స్ ఇంజనీరింగ్ 2025 సమ్మిట్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచే దిశగా ఎప్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 23,24 తేదీలలో ఎస్. ఆర్.ఎం.యూనివర్సిటీ నందు సిస్టమ్స్ ఇంజినీరింగ్ సమ్మిట్ – 2025 జరుగుతుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ తెలిపారు. నగరంలోని ఓ హోటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త విధానంలో సిస్టమ్స్ పని తీరు గురించి విద్యా విధానంలో రానున్న మార్పుల గురించి సిస్టమ్స్ ఇంజనీరింగ్ నిపుణులు రెండు రోజుల సదస్సులో వివరిస్తారని అన్నారు. అలాగే రానున్న కాలంలో రాష్ట్రంలోని కొన్ని విద్యా సంస్థలలో సిస్టమ్స్ ఇంజనీరింగ్ కోర్సు రానున్నది, ఈ విద్యా విధానం అలాగే వివిధ రంగాలలో సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రాధాన్యత గురించి తెలిపచేస్తారని అన్నారు. ఈ నెల 23 వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి బోయింగ్ నిపుణులు డాక్టర్ వై.యోగానంద తో పాటు పలువురు విద్యా వేత్తలు వివిధ విశ్వవిద్యాలయాల నిపుణులు హాజరుకానున్నారని అన్నారు.దేశ వ్యాప్తంగా సుమారు 450 కి పైగా. హాజరు కానున్నారని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ బి. సంబిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ ఎస్. భవాని శంకర్ పాల్గొన్నారు.

వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ క్రీడలు అభినందనీయం

- స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి

విశాలాంధ్ర - గుడివాడ : ఫోటో, వీడియో గ్రాఫర్లు క్రీడల పట్ల ఆసక్తి చూపించి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక స్టేడియంలో గుడివాడ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిపిఎల్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో సూపర్ స్టార్ విజయం సాధించడంతో గెలపొందిన జట్టు యలవర్తి శ్రీనివాసరావు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడివాడ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరీదు హరిబాబు, కేతిరెడ్డి జయవంశీ పవన్, ఎండి జికిర్య, గుడివాడ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, టోర్నమెంట్ ఆర్గనైజర్ పంచకర్ల కృష్ణచైతన్య, కార్యదర్శి అనిల్‌బాబు, కోశాధికారి ఆళ్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

మహా కుంభమేళాకు తరలిన బృందం

విశాలాంధ్ర - కూచిపూడి : ఉత్తరప్రదేశ్.లోనిప్రయాగలో కొనసాగుతున్న "మహా కుంభమేళా"కు కృష్ణా జిల్లాలోని మొవ్వ మండలం పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలోని మముక్షుజనమహాపీఠాధిపతి ముక్తేశ్వరగౌర కృష్ణ గురూజీ తరలివెళ్లారు. మహా కుంభమేళా నిర్వాహకులు ఆహ్వానాన్ని అందుకున్న పీఠాధిపతితో పాటు శ్రీకృష్ణాశ్రమవాసులుపది మంది దాకా వెళ్లి కుంభమేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. మముక్షుజనమహాపీఠాధిపతి గౌర కృష్ణ కుంభ మేళాలో పాల్గొన్ననంతరం గురువారంనిర్వహించే సమావేశానికి ఆహ్వానితులుగా హాజరవుతారు. ఇదే విషయాన్ని బుధవారం ఆశ్రమ వాసి తుర్లపాటి ఆనంద్ వెల్లడించారు.

గుడివాడ అభివృద్ధి, స్వచ్ఛతకు సహకారం అందించాలి

విశాలాంధ్ర - గుడివాడ : స్వచ్ఛ గుడివాడ రూపకల్పన కోసం పురపాలక సంఘం చేస్తున్న కృషిలో ప్రజలు కూడా భాగస్వామ్యులై తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ.24 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 100 పుష్ కార్ట్స్‌ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ విలేకర్లుతో మాట్లాడుతూ ప్రతి పుష్ కార్ట్‌లో 6వందల లీటర్ల సామర్థ్యం గల నాలుగు డస్ట్ బిన్లు ఏర్పాటు చేశామని, నూతన పుష్ కార్ట్స్ ద్వారా నేటి

నుంచి 36 వార్డుల పరిధిలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తామని తెలియచేశారు. ప్రతి 350 ఇళ్లకు మైక్రో ప్యాకెట్ రూట్ మ్యాప్ సిస్టం ఏర్పాటు చేశామని, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మట్లాడుతూ గుడి వాడ అభివృద్ధి స్వచ్ఛతకు ప్రభుత్వం పురపాలక సంఘం ఎంత కృషి చేస్తున్న ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఫలితాలు సాధించలేమన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నేడు ప్రారం భించిన పుష్ కార్ట్స్ ద్వారా మున్సిపల్ సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జగన్మోహనరావు, సానిటరీ ఇన్స్పెక్టర్, ఏఈలు, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

మోటూరు గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం మోటూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గురుకుల పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాము తరగతుల వారీగా తిరుగుతూ విద్యార్థినిలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలపై అరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విలేకర్లుతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. విద్యా వ్యవస్థ అభివృద్ధికి మంత్రి లోకేష్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగానే వసతి గృహాల్లో విద్యార్థులకు సదుపాయాలు అందేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. నియోజకవర్గంలోని వసతి గృహాల్లో సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలన్నారు ఈ తనిఖీలలో మండల ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, మోటూరి పంచాయతీ కార్యదర్శి పి.జనార్దన్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్‌రావు, శేషగిరి, కటారి ప్రసాద్ పాల్గొన్నారు.

గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు పరిశీలన

విశాలాంధ్ర- కంచికచర్ల : కంచికచర్లలోని గవర్నమెంట్ హాస్పిటలకి వచ్చే పేషంట్ల ఇబ్బందులను సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ బుధవారం ఎంపీపీకి వివరించారు. కంచికచర్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్లే రహదారి గుంతలు పడి హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వచ్చే పేషెంట్ పలువురు ఇబ్బందులకు గురవుతు న్నారని సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ ఎంపీపీ మాలక్ బషీర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ రహదారిని పరిశీలించి మండల పరి షత్ నిధులు కేటాయించి రహదారికి మరమ్మతులు జరిగే విధంగా కృషి చేస్తా నని తెలిపారు. తన దృష్టికి కూడా హాస్పటల్ సిబ్బంది పేషెంట్ల ఇబ్బందులను తీసుకువచ్చారని వెంటనే రహదారి మరమ్మతులు జరిగే విధంగా చర్యలు తీసుకుందామని తెలిపారు.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో కార్గో వాహనాల శ్రేణిని ఆవిష్కరించిన మోంట్రా ఎలక్ట్రిక్

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఈవియేటర్ (ఈవియేటర్) (ఎలక్ట్రిక్ ఎస్ సి వీ లు) సూపర్ కార్గో (ఎలక్ట్రిక్ 3-వీలర్లు) వాహనాలను మోంట్రా ఎలక్ట్రిక్ ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ కార్గోను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఆవిష్కరించడంపై సంతోషిస్తున్నామన్నారు . ఈ రెండు కొత్త ఉత్పత్తులు మా తదుపరి వృద్ధి, ఆవిష్కరణలకు దన్నుగా నిలుస్తాయన్నారు. – ట్రాక్టర్లు అనే 4 వ్యాపార విభాగాల్లో విస్తరించిన మోంట్రా ఎలక్ట్రిక్ సంస్థ 2070 నాటికి తటస్థ కర్బన ఉద్గారాల స్థాయిని సాధించేందుకు భారత్ చేస్తున్న కృషిలో కీలక పాత్ర పోషించనుందని మోంట్రా ఎలక్ట్రిక్ (టీఐ క్లీన్ మొబిలిటీ) చైర్మన్ అరుణ్ మురుగప్పన్ తెలిపారు. దేశవ్యాప్తంగా అప్‌టైమ్ మరింత మెరుగ్గా ఉండేలా మా విస్తృత డీలర్ల నెట్‌వర్క్ తోడ్పడుతుందని మోంట్రా ఎలక్ట్రిక్ (టీఐ క్లీన్ మొబిలిటీ) మేనేజింగ్ డైరెక్టర్ జలజ్ గుప్తా చెప్పారు. ట్రాక్టర్లు అనే 4 వ్యాపార విభాగాల్లో విస్తరించిన మోంట్రా ఎలక్ట్రిక్ సంస్థ 2070 నాటికి తటస్థ కర్బన ఉద్గారాల స్థాయిని సాధించేందుకు భారత్ చేస్తున్న కృషిలో కీలక పాత్ర పోషించనుందని మోంట్రా ఎలక్ట్రిక్ (టీఐ క్లీన్ మొబిలిటీ) చైర్మన్ అరుణ్ మురుగప్పన్ తెలిపారు. దేశవ్యాప్తంగా అప్ టైమ్ మరింత మెరుగ్గా ఉండేలా మా విస్తృత డీలర్ల నెట్‌వర్క్ తోడ్పడుతుందని మోంట్రా ఎలక్ట్రిక్ (టీఐ క్లీన్ మొబిలిటీ) మేనేజింగ్ డైరెక్టర్ జలజ్ గుప్తా చెప్పారు.సూపర్ కార్గోను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఆవిష్కరించడంపై సంతోషిస్తున్నామన్నారు . ఈ వ్యాపార విభాగాల్లో విస్తరిం చిన మోంట్రా ఎలక్ట్రిక్ సంస్థ 2070 నాటికి తటస్థ కర్బన ఉద్గారాల స్థాయిని సాధించేందుకు భారత్ చేస్తున్న కృషిలో కీలక పాత్ర పోషించనుందని మోంట్రా ఎలక్ట్రిక్ చైర్మన్ అరుణ్ మురుగప్పన్ తెలిపారు.

లాండ్ గ్రాబింగ్ చట్టంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్ : ప్రభుత్వం పేదల భూములకు భరోసా కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ల్యాండ్ గ్రాబింగ్ చట్టంపై అధికారులు అవగాహన కల్పించాలని జనసేన నాయకుడు తోట కృష్ణ కిషోర్ అన్నారు. ప్రభుత్వం అసైన్డ్ చేసి, పేదలకు పంపిణీ చేసిన భూములను నిబంధనలకు విరుద్ధంగా కొందరు పెద్దలు కొనుగోళ్లు చేసినట్లు తెలుస్తోందన్నారు. కొండపర్వ గ్రామంలో పెద్దఎత్తున ఈ వ్యవహారం జరిగి, పెద్దఎత్తున స్థిరాస్తి వ్యాపారం చోటు చేసుకుందనే ప్రచారం సాగుతోందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ఈ విషయమై అవగాహన కల్పించాలని ప్రభుత్వం సూచనలు ఇచ్చి నా, క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించటంలో విఫలమైనట్లు ఆయన ఆరోపించారు.

విద్యార్థులకు అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ శిక్షణ

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): తాము 2021లో ప్రారంభించిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ 8 భారతీయ రాష్ట్రాలలోని 272 జిల్లాల్లో 3 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 20,000 మందికి పైగా ఉపాధ్యాయులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిందని అమెజాన్ ఈరోజు ఢిల్లీలో జరిగిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ యొక్క 'కెరీర్స్ ఆఫ్ ?? ఫ్యూచర్' సమ్మిట్ ప్రారంభ ఎడిషన్లో ప్రకటించింది. సాంకేతిక రంగంలో లింగ అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమం ప్రధానంగా టైర్ 2 నగరాల్లో నివసించే 6 మరియు అంతకంటే ఎక్కువ తరగతుల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, హిందీ, ఇంగ్లీష్, తమిళం, తెలుగు, కన్నడ, ఒరియా మరియు మరాఠీతో సహ ఏడు భారతీయ భాషలలో ఆకర్షణీయమైన, బహుభాషా అభ్యాస సామగ్రిని వారికి అందిస్తుంది.

గాజు గ్లాసు గుర్తు రిజర్వ్‌పై హర్షం



విశాలాంధ్ర - అవనిగడ్డ : జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో జనసేన ను చేర్చడం జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అభినందనలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సార్వత్రికఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందని పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుందని ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకోవడంజనసేన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి చొరవతో దోసపాడు గ్రామములో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు సజ్జా శివకుమార్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండు రోజులుగా పూర్తి చేసినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

గుడివాడకు సత్కారం, వెనిగండ్లకు అభినందనలు

విశాలాంధ్ర - పెదపారుపూడి : గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా గుడివాడ జోన్స్ దయానందన్‌ను ఎంఈఎఫ్ (మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్) జిల్లా నాయకులు రావెళ్ల వరుణ కుమార్ జోన్స్ కార్యాలయంలో బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా రావెళ్ల మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జోన్స్‌ను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు పాలపర్తి ప్రకాష్ బాబు, కొల్లూరి కోటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళపై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర - ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గిరిజన మహిళపై దాడి చేయడం హేయమైన చర్య అని ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్ తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ అన్నారు. బుధవారం గోపాలపురం గ్రామంలో ఎమ్మెల్యే దాడి చేయడం వల్ల ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన భూక్యచంటిని దేవినేని అవినాష్ తిరువూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నల్లగట్ల స్వామి దాస్ వైసీపీ నాయకులతో కలిసి భూక్య చంటిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భూక్య చంటి దాడి ఘట నకు ఏ కొం డూరు పోలీస్ స్టేషన్లో కొలికపూడి శ్రీనివాస్ పై బాధితులు ఫిర్యాదు చేసిన ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయకుండా ఎందుకు ఆక్షేపి స్తున్నారని వారు ఆన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎవరి చేతిలోను ఉండదని పోలీ సులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. భూక్య చంటి కి రాష్ట్ర వైసిపి పార్టీ నాయకత్వం తో పాటు వైసిపి లీగల్ సెల్ చంటి కుటుం బాన్ని అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు . ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రివర్యులు మెరుగు నాగార్జున ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పిటిసి భూక్య గన్యా తిరువూరు జడ్పిటిసి యరమల రామచంద్రా రెడ్డి విస్సన్నపేట జడ్పిటిసి లోకేశ్వర్ రెడ్డి భూక్యరాణి గోపాలపురం సర్పంచ్ కోలా శీను వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు మూడు రవికుమార్ కంభంపాడు ఎంపీటీసీ కోట పుల్లారావు ఆకుల శ్రీనివాస్ కుక్కల వైకుంఠరావు కోడూరు సర్పంచ్ తేళ్లూరి సురేష్ వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర స్కూల్‌లో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - కంచికచర్ల : ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని లయన్స్ క్లబ్ ఫౌండర్ డాక్టర్ పుల్లగూర ప్రభాకర్‌రావు అన్నారు. పట్టణంలోని అక్షర స్కూల్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుని లయన్స్ క్లబ్ ఫౌండర్ డాక్టర్ పుల్లగూర ప్రభాకర్‌రావు అక్షర విద్యా సంస్థల చైర్మన్ గడుపూడి శ్రీరామ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు మాట్లా డుతూ ఈ మెడికల్ క్యాంపులో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. అక్షరా విద్యా సంస్థల చైర్మన్ గడుపూడి శ్రీరామ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అక్షర విద్యాసంస్థల కర స్పాండెంట్ కాసరగడ్డ రామారావు,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటప్పయ్య, లయన్స్‌క్లబ్ సభ్యులు సోమశేఖర్, పెద్దినేడి కోటేశ్వరరావు, ముప్పా వరప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఆవశ్యం

విశాలాంధ్ర - పామర్రు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మహిళల సైతం ముందుకు వచ్చి సహకరించాలని పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. పామర్రు నియోజకవర్గంలోని మొవ్వమండలం పెద ముత్తేవి గ్రామంలో బుధవారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో ఏ.పీ. ఖాదిఇండస్ట్రియల్ చైర్మన్ కేకే చౌదరితో కలసి పాల్గొన్నారు. ఖాది ఇండస్ట్రియల్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో 40రోజులుగా కొనసాగుతున్న మహిళలకు కుట్టు శిక్షణ తరగతులలో శిక్షణ పొందుతున్న మహిళల నుంచి వివరాలను సేకరించి వారిని ప్రోత్సహించారు. గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన 40మందికి పైగామహిళలు నేర్చుకుంటున్న కుట్టు శిక్షణ ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలబడి ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగానే సుమారు 60 లక్షల రూపాయల తో పల్లె పండగ ద్వారా ఏర్పాటు చేసిన 8 అంతర్గత సిమెంట్ రోడ్లలో శ్రీ లక్ష్మీపతి స్వామి దేవాలయం వద్ద గల రహదారిని లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఉప్పులపాటి నాగలక్ష్మి ప్రసన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ ఇండస్ట్రియల్ చైర్మన్ కేకే చౌదరి, ఖాది ఇండస్ట్రియల్ సి.ఎస్.ఓ. వి ఆర్ నాయక్, మొవ్వ మండల తెలుగుదేశం అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు సర్పంచ్ మూడేశివశంకర్, పంచాయతీ కార్యదర్శి కే సందీప్ రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుమార్ రాజా, ఖాదీ ఇండస్ట్రియల్ చైర్మన్ కేకే చౌదరిలను మహిళలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

నేషనల్ ఓటర్స్ డే నిర్వహించాలి

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : ఈనెల 25వ తేదీన 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తూర్పు నియోజ కవర్గంలోని అన్ని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, ఇన్స్టిట్యూ షన్స్ ప్రతినిధులతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సంబంధిత అధికారులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ప్రతి సెంటర్‌లో నేషనల్ ఓటర్ల డే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. దీనిలో భాగంగా తూర్పు నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలైన నేషనల్ ఓటర్ల డే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. యువ ఓటర్లు అయిన 18ఏళ్లు నిండి కొత్తగా నమోదు అయిన యువతకు ఓటు కార్డులు, 80ఏళ్లుపైబడిన సీనియర్ సిటిజన్లను సత్కరించాలని నిర్ణయించారు. ఆయా ప్రాంతాల్లో ర్యాలీలు, రంగవల్లులు, ప్రతిజ్ఞా చేయించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ అయిన వీఎంసీ అడిషనల్ కమీషనర్, పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్, హెచ్ఎంలు, నియోజకవర్గం సూపర్ వైజర్లు, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

చదరంగం అభివృద్ధిలో బొబ్బా రత్నారావు కృషి ఎనలేనిది

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణాజిల్లాలో చదరంగం ఆటను అభివృద్ధి చేయడంలో ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ వ్యవస్థాపకుడు బొబ్బా రత్నారావు ఎనలేని కృషి చేశారని కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వర రావు అన్నారు. వయసు మీదపడిన తర్వాత కూడా చదరంగంపై ఉన్న ఆసక్తితో ఎక్కడ పోటీలు జరిగితే అక్కడకు వెళ్లేవారన్నారు. జిల్లాలో చెస్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీని స్థాపించారన్నారు. ఇటీవల రత్నారావు మృతి చెందగా, ఆయన కుమారుడు, చెస్ అంతర్జాతీయ కోచ్, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి వీఆర్ బొబ్బా ఆధ్వర్యంలో అకాడమీ అధ్యక్షుడు బొబ్బా శ్రీనివాసరావు గన్నవరం మండలం ముస్తాబాదలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్‌ను కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ బసవేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. బొబ్బా చెస్ అకాడమీ అధ్యక్షురాలు బొబ్బా రచన, విప్రో కంపెనీ ప్రతినిధి బీ హస్మితతో కలసి బసవేశ్వరరావు రత్నారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. బొబ్బా చెస్ అకాడమీ, ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ శిక్షకులు సుమారు 92 మంది పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చదరంగం ద్రోణాచార్య అవార్డు గ్రహీత, చదరంగం మహారాణి కోనేరు హంపి తండ్రి కోనేరు అశోక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్ల నిధులు మంజూరు



విశాలాంధ్ర - బంటుమిల్లి : బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి పిఎం ఉష (ప్రధానమంత్రి ఉచ్చతార్ శిక్షా అభియాన్) పథకము క్రింద 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సూరగం, జగన్మోహనరావు బుధవారం పాత్రికేయులకు తెలిపారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లడుతూ రూ.5 కోట్ల కేంద్ర నిధులు వల్ల కళాశాలలోని వసతులు పూర్తిస్థాయిలో ఒనగూరుతాయని పేర్కొన్నారు. ఏపీఈ డబ్ల్యు ఐడిసి ద్వారా టెండర్లు పిలిచి, టెండర్లు ఖరారు చేయడం జరిగిందని, కాంట్రాక్టర్లు వచ్చి కళాశాలను చూసుకుని వెళ్లారని, త్వరలోనే ఈ బృహత్తర కార్యక్రమానికి శంఖుస్థాపన జరిగి, పనులు ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్ మోహన రావు తెలిపారు. బంటుమిల్లి డిగ్రీ కళాశాల కు మంచి భవిష్యత్తు ఉండాలని, రానున్న కాలంలో ఈ కళాశాల మరింత అభివృద్ధి చెందాలనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని,అందుకు తమ కళాశాల సిబ్బంది అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ ఎస్. జగన్మోహనరావు తెలియచేశారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - గన్నవరం : పేదల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండా వీరస్వామి రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్నవరం మండలం బూతుమిల్లిపాడు నివాసితులు బుద్ధవారం గ్రామ సచివాలయంలో అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అర్హులైన పేదలకు గ్రామంలో 3 సెంట్లు పట్టణంలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యకర్తలు ముద్ర బోయిన వెంకటేశ్వరవు. యం హరినరాయన. యం రామదాసు, పందేటి పిచ్చయ్య, జయరాజు , సుబ్బారావు,కె కనకదుర్గ, బాలమ్మ తాడిశెట్టి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఫైనల్ లెవెల్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అవనిగడ్డ : క్యాట్ ఫైనల్ లెవెల్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలి పారు. బుధవారం చైతన్య పాఠశాలలో గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్ నగదు బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆరు నుంచి పదోతరగతి వరకు విద్యార్థులకు నిర్వహించిన నాలెడ్జి అసైన్మెంట్ టెస్ట్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. డిసెంబర్ 8వ తేదీ మచిలీపట్నంలో కృష్ణాజిల్లా జోన్ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన టెస్ట్ ఫైనల్లో గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు నగదు బహుమతిని ఏడుగురు విద్యార్థులు అందుకున్నారని, గోల్డ్ మెడలు , మెరిట్ సర్టిఫికెట్లు 33 మంది విద్యార్థులు అందుకున్నా రని, మరో 32 మంది మెరిట్ సర్టిఫికేట్ అందుకున్నారని అన్నారు. కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల ఈ జి ఎం మురళీకృష్ణ ఆర్ ఐ రాజేష్ బాబు కోఆర్డినేటర్ అశోక్ డీన్ సుధాకర్ సి బ్యాచ్ ఇన్చార్జ్ శివాజీ ఏవో కే శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అల్టిమేట్ కేర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : కేర్ హెల్త్ ఇన్స్యూరెన్స్ వారు ఆరోగ్య పరిరక్షణలో ఒక నూతన బెంచ్ మార్క్ సాధనకు అద్భుతమైన ఆరోగ్య బీమా అల్టిమేట్ కేర్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలి పారు. మన అనుకోని వైద్య అత్యవసర పరిస్థితు లను ఈ బీమా పథకం ద్వారా మనీబ్యాక్, లాయల్టీ బూస్ట్, వెల్నెస్ డిస్కౌంట్, ఇన్ఫినిటీ బోనస్ ఇంకా అనేక రకాల ప్రయోజ నాలను పొందుతారన్నారు. విస్తృతమైన ఆరోగ్య కవరే జీని అందించటమే కాక, మనీబ్యాక్ ఫీచర్ కలిగిన పాలసీ అల్టి మేట్ కేర్ ఇది పాలసీదారులు ఆరోగ్యం గా ఉండటానికి రివా ర్డ్ అందిస్తుందన్నారు. ఆరోగ్యక రమైన రోజులు కార్యక్ర మంతో రెన్యూవల్ ప్రీమియంపై 30 శాతం వరకు వెల్‌నెస్ డిస్కౌంట్‌ని అందిస్తుందన్నారు . ఈ పాలసీ ఆవిష్కరణ సంద ర్భంగా, కేర్ హెల్త్ ఇన్స్యూరెన్స్ హెడ్ - డిస్ట్రిబ్యూషన్ అజయ్ షా మాట్లాడుతూ, " ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ రంగంలో ఖాతాదారులకు సమగ్రమైన పటిష్టమైన ఆర్థిక భద్రతను కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఖాతాదారులకు మంచి ఆరోగ్యం ఆరోగ్యానికి అవసరమైన ఆర్థిక భద్రతను కల్పించాలనే లక్ష్యంతో అల్టి మేట్ కేర్ ఆవిష్కరించినట్లు చెప్పారు. మెడిచోచర్లు అనేక సంవ త్సరాల పాలసీ వ్యవధిలో ఒకే క్లెయిమ్ ఉంటే పాలసీ యొక్క మొదటి పాలసీ రిన్యూవల్ తర్వాత ఒక్కొక్కటి రూ. 250 విలువైన రెండు ఫార్మసీ వోచర్‌లు లభిస్తాయని వివరించారు .

సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు

కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో పంటల సాగు ఖర్చులకు అనుగుణంగా రైతులకు పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకా రం పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకోవటంతో పాటు స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ప్రభు త్వం తీసుకుంటున్న చర్యల్లో రైతులు కీలక భాగస్వా ములు కావాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-ఎన్టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్‌టీసీ) సమావేశం బుధవారం కలెక్టర్ కార్యా లయంలో జరి గింది. ఈ సమావేశానికి వ్యవసా యం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, రైతులు, బ్యాంకర్లు హాజరయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటలకు ఎకరా విస్తీ ర్ణానికి రుణ పరిమితిపై ప్రతిపాదనల రూపకల్ప నకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసు కుని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2025-26కు వరికి రుణ పరిమితి రూ.46వేలు, మిరప (డ్రై)కు రూ.లక్షా10 వేలు, మిరప(ఇరిగేటెడ్)కు రూ.లక్షా,15వేలు, మామిడికి రూ.42,500, ఆయిల్ పామ్‌కు రూ.75 వేలు, పట్టు పురుగుల పెంపకానికి రూ.60వేలు ఇలా వివిధ పంటలకు, వ్యవసాయ అను బంధ కార్యకలాపాలకు రుణపరిమితిని ప్రతిపాది చినట్లు చెప్పారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గతేడాది కంటే అధిక రుణ పరిమితిని ప్రతిపాదించామని, రుణ పరిమితికి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరుకు అవ కాశ ముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావే శంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమి టెడ్ సీఈవో శ్యామ్‌మనోహర్, జీఎం రంగ బాబు, అసిస్టెంట్ ఎల్‌డీఎం రమేష్, జిల్లా వ్యవసా యాధికారి విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీకుమార్, రైతులు నరసింహారావు, నాగేశ్వర రావు, అజయ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

యాక్సిస్ నుంచి యాక్సిస్ నిఫ్టీ500 ముమెంటం 50 ఇండెక్స్ ఫండ్

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): భారత్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ సంస్థ, నిఫ్టీ500 ముమెంటం 50 టీఆర్‌ఐని ట్రాక్ చేసే యాక్సిస్ నిఫ్టీ500 ముమెం టం 50 ఇండెక్స్ ఫండ్ పేరిట ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరిం చింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో) 2025 జనవరి 24న ప్రారంభమై ఫిబ్రవరి 7 వరకు అందుబాటులో ఉంటుంది. నిఫ్టీ500 ముమెంటం 50 టీఆర్‌ఐ ఈ ఫండ్‌కి ప్రామాణికంగా ఉంటుంది. మరింత సరళతరంగా, తక్కువ వ్యయాలతో కూడుకున్న సాధనం ద్వారా, వృద్ధి గతిలో ఉన్న స్టాక్స్ అందించే ప్రయోజనాలను పొందేందుకు, దేశీయంగా పెట్టుబడులకు సంబంధించి ప్యాసివ్ వ్యూహాలపై భారతీయ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆసక్తిని ఈ కొత్త ఫండ్ ప్రతిబింబిస్తుంది. ఖర్చులు తీసివేయడానికి ముందు, ట్రాకింగ్ ఎర్రర్‌కి లోబడి, నిఫ్టీ500 ముమెంటం 50టీఆర్‌ఐకి అనుగుణమైన రాబడులను అందించాలనేది ఈ స్కీము లక్ష్యం.

ప్రకటన

నా క్లయింటు కృష్ణాజిల్లా, మచిలీపట్నం "సాచీ ప్రాజెక్ట్స్" (SAACHI PROJECTS) తరుపున పార్టనర్స్ యిచ్చిన సంజాయిషీ మేరకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలుచేయుటకు నిశ్చయించుకొనియున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు ఆస్తికి ఇతర హక్కుదారులు గానీ, క్లయిములు, తాకట్టులు గానీ, దావాలు గానీ ఉన్న యెడల తమ యొక్క అభ్యంతరములు దిగువ అడ్రసుకు 10 రోజులలోగా వ్రాతపూర్వకముగా తెలియజేయవలసినది. లేని యెడల సదరాస్తి నిప్పేచి ఆస్తి గా పరిగణించబడును.

షెడ్యూలు ఆస్తి :- కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, మచిలీపట్నం మండలం, యస్.యన్. గొల్లపాలెంగ్రామంలోని ఆస్తి వివరం.

యజమానులు :	ఆర్.యస్.నెం. :	విస్తీర్ణం (య.సెంట్లు) :
కొమ్మూరి మోహన్ మురళీకృష్ణ ప్రసాద్ :	150-6	3-27
	90-7	0-35
	90-8	2-15
	91-3	1-98
	వెరశి	య. 7-75 ట్లు
కొమ్మూరి బాల సుబ్రహ్మణ్యేశ్వరరావు :	107-1	0-50
	95-2	0-99
	95-3	1-06
	95-4	0-29
	107-4	2-29
	వెరశి	య. 5-13 ట్లు
కొమ్మూరి సత్య వెంకట రఘునాథ్ :	107-2	3-12
	88-1	0-99
	90-7ఎ	1-55
	95-4	0-71
	107-1ఎ	1-42
	90-4	1-00
	85-3	1-00
	85-4	1-57
	85-5	0-29
	వెరశి	య. 11-65 ట్లు
కొమ్మూరి పావని :	90-5	0-42
కొమ్మూరి దీక్షిత :	92-6	0-97
కొమ్మూరి నిహాల్ :	107-4	0-93
ముద్దినేని సాయి సందిని :	107-3	1-41
	107-4	2-18
	వెరశి	య. 3-59 ట్లు
బేతపూడి దావీదు :	111-1 ఎ	0-54
ఆకురాతి అమరేంద్రకుమార్ & ఆకురాతి శ్రీవిద్య :	90-2 ఎ	1-18
	112-2	0-52
	113-1బి	0-25
	113-2	0-33
	వెరశి	య. 2-28 ట్లు
జిట్టబోయిన దుర్గా ప్రసాద్ :	85-1	0-30
జిట్టబోయిన మణికంఠ ఫణీంద్ర కుమార్ :	95-1	0-38
	96-1	0-68
	వెరశి	య. 1-36 ట్లు
తరకటూరి రత్న కరుణమ్మ :	92-1	0-25
మురారి రమాదేవి :	90-6	0-25
కోస రాజేశ్వరరావు :	92-1	0-25
	92-2	0-20
	92-3	0-05
	వెరశి	య. 0-50 ట్లు
ముచ్చర్ల తాయారమ్మ :	87-3	0-95

మచిలీపట్నం
తేది. 22-01-2025

కోట మెహర్ ప్రసాద్
అడ్వకేట్
డోరు నెం. 17-305ఎ
ఈడేపల్లి, మచిలీపట్నం.
ఫోన్ నెం. 9440772309.

ఐఫోన్‌లో ట్రూకాలర్ పని చేస్తోంది

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : ప్రముఖ ప్రపంచవ్యాప్త కమ్యూనికేషన్స్ ప్లాట్‌ఫార్మ్, ట్రూకాలర్, ఇప్పుడు ఐఫోన్ కోసం అతిపెద్ద అప్‌డేట్‌ను అందించింది. ఈ కొత్త అప్‌డేట్ ప్రతిచోట ట్రూకాలర్ స్పామ్, స్కామ్ బ్లాకింగ్ సామర్ధ్యాలను ఐఫోన్ యూజర్స్ కు అందిస్తుంది. ఇది ఇప్పుడు తన ఆండ్రాయిడ్ ప్రత్యర్థితో సమానంగాఅన్ని రకాల కాల్స్ ను గుర్తించే సామర్థ్యం కలిగి ఉంది. ఇది గోప్యత పరిరక్షణ విధానంలో లైవ్ కాల ర్ ఐడీని అందించుటకు ట్రూకాలర్ వంటి యాప్స్ కోసం అభివృద్ధి చేయబ డిన ఆపిల్ లైవ్ కాలర్ ఐడీ లుక్‌అప్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా సాధ్యపడింది.

27 నుంచి తపస్వి 8వ ఆహ్వాన నాటకోత్సవములు



విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : తపస్వి కల్చరల్ ఆర్ట్స్ ఎనిమిదవ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవములు ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు గాంధీనగరం హనుమంతరాయ గ్రంథాలయం కళా వేదికపై జరుగు తాయని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వేమూల హజరత్తయ్య గుప్తా తెలిపారు. బుధవారం ఉదయం సంస్థ కార్యాలయం నరసింహ నివాస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర నాటక కళా సమితి, కొడాలి బ్రదర్స్‌తో సంయుక్తంగా డాక్టర్ నందమూరి తారక రామారావు కళా పరిషత్ పేరిట ఈ ఆహ్వాన నాటకోత్సవములు జరుగుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మకత, సంస్కృతి సమితి సౌజన్యంతో నిర్వహి స్తున్న నాటకోత్సవముల మూడు రోజులు సాయంత్రం 6 గంటలకు సి హెచ్ అజయ్ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అనంతరం రోజుకి రెండు నాటికలు చొప్పున మూడు రోజులు ఆరు నాటికలు ప్రదర్శితమ వుతాయని తెలిపారు. తపస్వి కల్చరల్ ఆర్ట్స్ కార్యదర్శి, నటుడు సూర్యదేవర జగన్నాథరావు మాట్లాడుతూ కళాప్రాంగణానికి మొదటి రోజు కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, రెండో రోజు నటుడు కర్నాటి లక్ష్మీ నరసయ్య, మూడవరోజు నటుడు ధూళిపాళ సీతారామశాస్త్రి నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు ముగ్గురు ప్రముఖులను సత్కరిం చుకుంటు న్నట్లు తెలిపారు. మూడు రోజులు సాయంత్రం 6 గంటలకు జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలి పారు. ఈ సమావేశంలో బాయన శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MANISH KUMAR (old Name) S/o Uttam Chand, Resident of D. No 11-29-39, 1st Floor, Gurukrupa Building, Avulavari Street, One town, Vijayawada-520001, NTR District, A.P. I have changed my Name as MANISH KUMAR JAIN (New Name) S/o Uttam Chand Hereafter my Name is known as MANISH KUMAR JAIN (New Name) S/o Uttam Chand.

CHANGE OF SUR NAME

I, Mudila Rambabu (Old Sur Name), S/o. M. Anjaneyulu, R/o. D.No. 13/32, Neela Mahal Road, Patimeeda, Gudivada, Krishna Dist., A.P. I, declare that I, have changed my sur name as MUDILI RAMBABU (New Sur Name). Here after my name is known and called as MUDILI RAMBABU

CHANGE OF NAME

I, Mudila Lalitha Kumari (Old Name), W/o. Mudili Rambabu, R/o. D.No. 13/32, Neela Mahal Road, Patimeeda, Gudivada, Krishna Dist., A.P. I, declare that I, have changed my name as MUDILI LALITHA PARAMESWARI (New Name). Here after my name is known and called as MUDILI LALITHA PARAMESWARI.

PASSPORT LOST

I, Pamarthi Alekhya, W/o. Rajesh Polagani, R/at Door.No.1-471, G Floor, Thotalo, Kanuru, Vijayawada, Krishna District., A.P. Lost Passport Bearing No.P/IND/X9329434 on 11-01-2025 while I am travelling Kanuru to One Town, Vijayawada. Finders please contact: 8555804914

NOTICE

IN THE COURT OF THE PRL. DIST.JUDGE:: GUNTUR
M.V.O.P. No. 780 / 2016

Between:
Mukku Nagendra Reddy. ...Petitioner
And
J.Chalapathi Rao and Others. ...Respondents

To,
R-1:J. Chalapathi Rao, Son of Sriramulu.#Door No.1-5-1/1. Rama Krishna Towers, Vijayawada.
(Owner of the Car bearing No.AP. 16.CU.2877)

పై నెంబరు O.P.ని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలుకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:27-01-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకుగల ఆక్షేపణలుతెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-01-2025

వట్టిజొన్నల బ్రహ్మా రెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

ప్రకటన

నా క్లయింటు అయిన ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, విద్యాధరపురం, కామకోటీనగర్, శంకరమఠం వీధి, డోరు నెం.1-4/4-1/1 కాపురస్తులు **కప్పగంతు వెంకట విశ్వనాథ శాస్త్రి గారి ద్వితీయ కుమారుడు కప్పగంతు దుర్గాప్రసాద్** యిచ్చిన సంజాయితీ ప్రకారం తెలియజేయునది ఏమనగా...

యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి అనగా కర్నూలు జిల్లా, వెలుగోడు మండలం, వెలుగోడు కాపురస్తులు **చాగం యల్లమందరెడ్డి గారి కుమారుడు చాగం తిరుపాలురెడ్డి గారి** వద్ద నుండి క్రయం పొందుటకు నిర్ణయించుకొని, కొంత సొమ్మును అడ్వాన్సుగా చెల్లించి మిగతా క్రయధనం చెల్లించుటకు సిద్ధముగా యున్నారు. నా క్లయింటు పేరున గాని, లేదా వారు కోరిన వారి పేరున గాని క్రయ దస్తావేజు వ్రాయించి రిజిష్టరు చేయించుకొనుటకు యెగ్రిమెంటై యున్నారు. సదరు చాగం తిరుపాలురెడ్డి గారు షెడ్యూలు దాఖలా ఆస్థిని ది. **05-02-2014**న ఉప్పలపాటి ఆదిరాజు గారి కుమారుడు ఉప్పలపాటి సాంబశివరాజు గారి తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంట్ నూతులపాటి వెంకట్రామయ్య గారి కుమారుడు మల్లిఖార్జునరావు గారి వద్ద నుండి క్రయం పొంది, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, **దస్తావేజు నెం. 553/2014** రుగా రిజిష్టరు విక్రయ దస్తావేజుగా నమోదు కాబడినది. దర్శిలా చాగం **తిరుపాలురెడ్డి** గారు పైతెలిపిన దస్తావేజులోని విస్తీర్ణము తప్పుగా నమోదైనందున, సదరు తప్పును సరిచేసుకొని, అందుకు నిదర్శనముగా **ది.16-12-2024**వ తేదీన ఒక స్వీయ సవరణ దస్తావేజును వ్రాసుకొని, దానిని విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో **నెం.74723/2024** రుగా రిజిష్టరు చేసుకొన్న ఆస్థియై యున్నది. యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తిపై గాని, సదరు విక్రయమునకు సంబంధించి గాని ఎవరికైనా అభ్యంతరములు గాని, క్లయిమ్స్ గాని, కోర్టుజప్తులు గాని, అవిభాజ్యపు హక్కులు గాని వున్న యెడల యీ ప్రకటన వెలువడిన ఏడు రోజులలోపు యీ క్రింది చిరునామాకు తగిన ఆధారాలతో రిజిష్టరు పోస్టు విత్ తిరిగి ద్వారా తెలియజేయగలరు. గడువు తేదీ లోపు యెట్టి అభ్యంతరములు రాని యెడల షెడ్యూలు దాఖలా ఆస్థి నిర్వివాదమైన ఆస్థిగా యెంచి నా క్లయింటు క్రయ దస్తావేజు రిజిష్టరు చేయించుకోగలవాడని యావన్మందికి తెలియజేయడమైనది. గడువు తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింటుకు బైండ్ చేయజాలవు.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్.జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామ రీసర్వే నెం. 84/1, ప్లాటు నెం. 22 పార్టు(పడమర వైపు) దాఖలా చ.గ. 120-78లు స్థలమునకు హద్దులు: **తూర్పు** : వెన్నపూస నాగిరెడ్డి గారికి విక్రయించిన స్థలం. అ.22-0లు, **దక్షిణం** : కారెంపూడి అంజయ్య గారి భూమి అ.49-5లు, **పడమర** : అ.33-0లు వెడల్పు గల రోడ్డు అ.22-0లు, **ఉత్తరం** : అ.33-0లు వెడల్పు గల రోడ్డు అ.49-5లు, యీ నాలుగు హద్దుల మధ్య **చ.గ. 120-78లు లేక చ.మీ. 100-98ర్లు** స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మాత్రము. యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

పి. ఇందిర, B. Com., B.L
న్యాయవాది
కామకోటీనగర్, విజయవాడ- 520 012.

ప్రజారక్షణలో రాజీ లేకుండా పనిచేస్తాం

- ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసుల విధులు
- హోంమంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - విజయవాడ క్రైం: ప్రజారక్షనలో రాజీలేకుండా పోలీసులు పని చేస్తారని, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహిస్తారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. బుధవారం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో హాల్‌లో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్ష కమిటీల ప్రారంభోత్సవం జరిగింది. పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హోంమంత్రి, రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నీ వ్యవస్థలు భ్రష్టుపట్టాయని ఆరోపించారు. పోలీసులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించటంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకోవటంలో సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భద్రత విషయంలో రాజీలేకుండా పోలీసులు పని చేస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధులు కూడా ప్రజల భద్రత కోసం అంకితభావంతో ఉన్నారన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పోలీసులు పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి లేకుండా చేసేందుకు అన్నీ మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు. రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సురక్ష వంటి కార్యక్రమాలను రూపొందించామని అన్నారు. మార్చి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. టెక్నాలజీని విస్తృతంగా వాడుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా టెక్నాలజీ సాయంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో 1100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారిస్తామన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, గద్దె రామ్మోహన్‌రావు, వసంత కృష్ణ ప్రసాద్, శ్రీరాజగోపాల్ తాతాయ్య, కొలికపూడి శ్రీనివాస రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ బకాయిలు వెంటనే జమ చేయాలి

విశాలాంధ్రబ్యూరో - మచిలీపట్నం : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి సంబంధించిన పిఎఫ్ బకాయిలు వారి ఖాతాలలో జమ చేయించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఓ ఎల్ రావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ ఆశాలతకు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లా సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి సంబంధించిన పీఎఫ్ బకాయిలు గత ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటి ని వెంటనే జబ్బు చేయిం చేలా చూడాలని ఆర్ ఎం ఓ కు వినతిపత్రం అందించా మని, దీనిపై ఆమె సానుకూ లంగా స్పందించారని అన్నారు. వర్కర్లకు న్యాయం జరగకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు జయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గా వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం ఫణీంద్ర, కోశాధికారి పి సుధీర్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో యుద్ధ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి

జిల్లా నెక్స అధ్యక్షులు గరిమెళ్ల శివనాగేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా కమాండర్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా విజయవాడలోని ఇ.సి.హెచ్.ఎస్(మిలటరీ) హాస్పటల్‌ను సందర్శించారు. ఈ సందర్భం గా ఎన్.టి.ఆర్, జిల్లా నెక్సా అసోసియేషన్ అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అజయ్ మిశ్రాకు స్వాగతం పలికారు. అనం తరం ఆయన పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్ మిశ్రాతో శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సబ్ ఏరియా కమాండర్ మిలటరీ ఆఫీసు ఇంకా తెలంగాణ రాష్ట్రం హైదారాబాద్‌లోనే ఉందని, రాష్ట్రం విడి పోయి పదేళ్ళు గడిచినా సబ్ ఏరియా కమాండర్ ఆఫీసు హైదా రాబాద్ లో ఉన్న దానిని వెంటనే విజయవాడకు తరలించాలని ఆయన కోరారు. మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్ హాస్పటల్‌ను విజయవాడ మిలటరీ హాస్పటల్‌కు అనుసంధానం చెయ్యాలనీ, విజయవాడలో నడుస్తున్న యన్.సీ.సి క్యాంటీన్‌ను సబ్ ఏరియా క్యాంటీన్‌గా చేయాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడలో యుద్ధ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని అజయ్ మిశ్రాకు ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ కెవి.గుప్తా, ఎస్ఎస్ఎస్.రావు, అహ్మద్‌ఖాన్, రామానుజ గుప్తా, వివిఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఉల్లాస్' పథకంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - నూజెండ్ల : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ఉల్లాస్ పథకంపై ప్రతి వెలుగు మహిళ అవగాహన పెంచుకోవాలని పల్నాడు జిల్లా శ్రీనిధి ఏజీఎం రంతు చిన్న బుల్లియ్య అన్నారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వెలుగు సిబ్బంది ఉల్లాస్ పథకంపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతిబక్కరూ మండలంలోని చదువుకోని వారిని గుర్తించి ప్రతిరోజు రాత్రి వారికి రెండు గంటలపాటు బోధించాలని సూచించారు. డ్వాక్రా మహిళలు గాని, ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు కానీ వేలిముద్రలు వేయకుండా సంతకాలు చేసే విధంగా చేయాలని తెలిపారు. డిజిటల్ విద్య, బ్యాంకు లావాదేవీలపైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎన్.రా మాంజనేయులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.సుజాత, సీసీలు కొండలు, వెంకట్రావు, హనుమంతరావు, రాజశేఖర్, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, వీఓఏలు పాల్గొన్నారు.

దుర్గగుడి ప్రధాన అర్చకులు మృతి

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం ప్రధాన అర్చకులు లింగంభోట్ల బద్రీనాథ్ బాబు (64) కన్ను మూశారు. బుధవారం తెల్లవారు జామున బద్రీనాథ్ బాబు తన ఇంట్లోనే గుండెపోటుతో మృతి చెందారు. చాలా ఏళ్లుగా ఆయన దుర్గగుడి ప్రధాన అర్చకులుగా ఉన్నారు. బద్రీనాథ్ బాబు మృతి పట్ల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆలయ ఈవో రామ చంద్రమోహన్, అలయ అధికారులు సంతాపం ప్రకటించారు.

నేడు సూర్యఘర్ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : ఆర్థిక చేయూత, పర్యావరణ పరిరక్షణకు మేలు చేసే పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఈనెల 23న ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహిస్తోన్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం పీఎం సూర్యఘర్‌పై అధికారులు, వెండర్లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7లోగా మరో 1,100 యూనిట్లు గ్రౌండింగ్‌కు సిద్ధం కావాలన్నారు. ఇందుకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకుని అధికారులు, వెండర్లు సమన్వయంతో పని చేసి యూనిట్లు ప్రారంభానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకంపై గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా అవగాహన ర్యాలీలు నిర్వహించేందుకు ఎంపీడీవోలతు, మున్సిపల్ కమిషన్లును ఏర్పాటు చేయాలన్నారు. ఈ ర్యాలీలో సచివాలయ సిబ్బంది, ప్రజలు, కళాశాల, పాఠశాల విద్యార్థులు మానవ హారాలతో పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. సచివాలయ సిబ్బందికి పోస్టర్లు, బ్యానర్లు అందిజేయటంతో పాటు జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు కూడా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ ముర ళీమోహన్, ఇన్‌స్టలేషన్స్ వెండర్లు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ జయమ్మ బుధవారం తెలిపారు.ఆమె తెలిపిన వివరాలు ప్రకారం గుణదల - రామవర ప్పాడు సమీపంలో ఉన్న అప్‌లైన్ రైల్వే ట్రాక్ వద్ద సుమారు 50 నుండి 55 సం.ల గుర్తు తెలియన వ్యక్తి రైలు కింద పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఘటనాస్థలం వద్దకు వెళ్ళి పరిశీలించగా మృతుడు ఎత్తు 5.5 తో చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడు. శరీరంపై లేత ఆకుపచ్చ రంగు టీషర్టు,నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. అంతకు మించి వివరాలు, అధారాలు లభ్యం కాలేదు. వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో 9866909335, 9440627544లో సంప్రదించాలని కోరారు .

జాతీయ క్రీడాకారులుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ మరియు ఉమ్మడి కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఈ నెల 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న 68 వ స్కూల్ గేమ్స్ అండర్ 14 బాల,బాలికల జాతీయ సెపక్ తక్రా పోటీల్లో పాల్గొనడానికి వివిధ రాష్ట్రాల జట్లు బుధవారం నగరానికి చేరుకున్నాయి.ఆంధ్ర ప్రదేశ్,జార?ండ్,మహారాష్ట్ర,తమిళనాడు జట్లు బుధవారం నగరానికి చేరుకున్నాయి.ఈ రాష్ట్రాల జట్లుకు రైల్వే స్టేషన్ లో స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు సంప్రదాయ పద్ధతిలో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.పోటీల్లో పాల్గొనే జట్టుకు స్థానిక హోటళ్లలో నిర్వాహకులు బస ఏర్పాటు చేశారు.ఈ జాతీయ పోటీల్లో 12 జట్లుకు హోటళ్లలో 60 కు పైగా గదులను ఏర్పాటు చేసారు.పోటీలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి యు .వి.సుబ్బారావు,రాష్ట్ర పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి భానుమూర్తి రాజు పర్యవేక్షిస్తున్నారు. పోటీలు కోసం నాలుగు కోర్టులు సిద్ధం చేశామని, రెండు కోర్టులకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశామని, పోటీల నిర్వహణ కార్యదర్శి సింహాద్రి రమేష్ తెలిపారు.జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టు వివరాలను జిల్లా పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు.బాలుర జట్టుకు మహమ్మద్ జాకీర్ అహ్మద్ నాయకత్వం వహిస్తుండగా ఎస్.కార్తీక్,ఎం.రేవంత్, జి.సందీప్,కె.అభిలాష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.బాలికల జట్టుకు వి.కావ్య నాయక త్వం వహిస్తుండగా ఎం.డి.రెహా నుమ, కె.లావణ్య,ఎన్.కవిత,ఎం.భానుప్రియ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కోచ్‌లుగా టి.రాజేంద్ర కుమార్,కె.నాగేంద్ర వ్యవహరిస్తున్నారని తెలిపారు.